# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

సంఘమిత్ర పాఠకులకు అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నది. చాలామంది విద్యార్థులకు మేథమేటిక్స్ పద్ధతులవలన లాభము చేకూరుతుందనేది మా విశ్వాసము. మేథమేటిక్స్ శీర్షికను ప్రశంసిస్తూ మాకు అందుతున్న ఈ-మెయిల్స్ దీనికి తార్కాణము. ముందు ముందు మరిన్ని సమస్యలను సులువుగా పరిష్కరించడానికి పద్ధతులను మేథమేటిక్స్ ద్వారా ప్రస్తావిస్తాము.

మన పెద్దలు చెప్పినట్లు 'విజ్ఞానము, ధనము మరియు ఆనందము పంచినకొద్దీ పెరుగుతాయి.' కావున నలుగురికి ఉపయోగపడుతుందని అనుకునే ఏ విషయము పైన అయినా శీర్షికలను పంపండి. దానిని ఎలా ప్రచురించాలో అది మేము చూసుకుంటాం. మీ రచనలను గాని, వివిధ శీర్షికలను గాని susri@sanghamitra.org <mailto:susri@sanghamitra.org> కి పంపండి.

సంఘమిత్రలోని సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం!, బాలమిత్ర శీర్షికలకు సరియైన సమాధానములు పంపినవారికి ఉగాది సంచిక (ఈ సంచిక నుండి కాదు. గమనించగలరు.) నుండి బహుమతిని ఇవ్వడానికి సంఘమిత్ర నిర్ణయించడం జరిగింది. కొంతమంది స్నేహితులు దీనికొఱకు ధనరూపేణగాని, వస్తురూపేణగాని బహుమతులను అందజేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేసారు. సమాధానములు పంపడం విషయములో ఇక మీదే ఆలస్యం.

గత సంచికలోని పద'చదరంగం' ఎవరూ సరియైన సమాధానములు పంపలేదు. చెప్పుకోండి చూద్దాం!, సమస్యల'తోరణం', "Kids Crossword" లను సాధించడానికి ప్రయత్నం చేసిన వారందరికి మా అభినందనలు. ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు మార్చి 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన E-mail లేదా Postal చిరునామాకు పంపగలరు. విజేత అయ్యేందుకు గడువులోపల సమాధానములు పంపవలసి ఉంటుంది. ప్రయత్నించండి మరి. విజయోస్తు!

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **మార్చి 15**.

సంపాదక బృందం.

మా చిరునామా:

Editor, Sanghamitra,
12176 Vivacite Walk, Apt# B,
Saint Louis,
MO 63146.

Phone : (314) 395-9516

E-mail :
susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com